క్లుప్తంగా

నాగదేవత విగ్రహ పత్రిష్ట


పూజలు చేస్తున్న వేద పండితులు

విడపనకల్లు: మండల కేంద్రంలోని భోగ లింగేశ్వ రస్వామి దేవాలయంలో బుధవారం నాగదేవత విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. తొలుత ఆలయంలో హోమం, మంగళహారతి, ధాన్యది వాసం, నవగ్రహ పూజ, చండీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆల యంలో నాగ దేవత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తులకు ప్రసాదం అందజేశారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి


వంటగదిని పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్‌యాదవ్

కళ్యాణదుర్గం: స్థానిక సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్‌యాదవ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బ్యారె క్‌లు, టాయిలెట్లు, వంటగది, స్టోర్ రూం, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఖైదీ లతో సమావేశమై మాట్లాడారు. సమస్యలపై ఆరా తీశారు. వైద్య సేవలు, ఆహార నాణ్య తను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసుల్లో వాదనలు వినిపించేందుకు లాయర్లు లేకపోతే లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి


ఆదిమూర్తి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం: వేపులపర్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మాల శిడిలప్ప గారి ఆదిమూర్తి(65) అనారోగ్యంతో మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న స్థానిక నాయ కులు బుధవారం గ్రామానికి చేరుకుని ఆది మూర్తి మృతదేహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఎంపీటీసీ బుసప్ప, మాజీ ఎం పీటీసీ మల్లేషప్ప, నాయకులు ఎల్లప్ప, వై . శర ణప్ప, మహలింగ , తిప్పేష్ , దేవరాజు, మం జు, రహేష్ , చరణ్‌తేజ్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ/కంబదూరు/కణేకల్లు: ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ ప్రధాన గ్రంథాలయ శాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి , కణేకల్లు గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యంబాబు తెలిపారు. బుధవారం ఆయా ప్రాంతాల్లో జాతీయ గ్రం థాలయ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిం చారు. 14వ తేదీ నుంచి వరుసగా ప్రారంభ వేడుకలు, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్య కారులను స్మరించుట, గ్రంథాలయాలపై సెమి నార్, వ్యాసరచన పోటీలు, మహిళలకు పోటీలు, విద్యార్థులకు బహుమతుల ప్రదానం తో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష


అధికారులతో చర్చిస్తున్న ఆర్డీఓ వసంతబాబు

కళ్యాణదుర్గం: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజ కవర్గాల్లో ఈనెల 23న నిర్వహించనున్న సాగు నీటి సంఘాల ఎన్నికలపై ఆర్డీఓ వసంతబాబు మైనర్ ఇరిగేషన్, హెచ్ఎల్‌సీ, బీటీపీ ప్రాజెక్టు పరిధిలోని డీఈలు, ఏఈలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో ఓటరు జాబితాను విడుదల చేశామన్నారు. జాబి తాలో అభ్యంతరాలుంటే ఈనెల 15లోపు తెలియ జేయాలన్నారు. 16వ తేదీ ఫైనల్ ఓటరు జాబి తాను రూపొందిస్తామన్నారు. సాగునీటి సంఘా లకు ఈ నెల 20న నోటిఫికేషన్ విడుదలవుతుంద న్నారు. 23న ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం నీటి సంఘం ఉన్న గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. డీఈలు బలరాముడు, దామోదర్, ఏఈలు మనోజ్‌కు మార్, సాయిరాం, హెచ్ఎల్‌సీ డీఈ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గని తెలుగు తమ్ముళ్లు

- ఉరవకొండ టీడీపీ చోటా నాయకుల బరితెగింపు
- డీఈఓ కార్యాలయానికే వచ్చి వార్నింగ్
- 'అన్న' లెటరిచ్చినా పట్టదా అంటూ సమగ్ర శిక్ష ఏపీసీ, డీఈఓలపై చిందులు



అనంతపురం ఎడ్యుకేషన్: ఉరవకొండ మోడల్ స్కూల్‌లో వార్డెన్, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల్లో చేర కుండా మంత్రి పయ్యావుల కేశవ్ పేరు చెప్పి అడ్డుపడిన వైనంపై 'సాక్షి'లో బుధవారం 'మా వారిని కాదని ఎలా ఇస్తారు?' అనే శీర్షికతో కథనం వెలువడింది. అయినా పచ్చ పార్టీ నాయకులు ఏమాత్రం వెనక్కు తగ్గలేదు. అధికారం ఉందనే ధీ మాతో ఏకంగా డీఈఓ కార్యాలయానికి వచ్చి సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు, డీఈఓ ప్రసాద్‌బాబుకు వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. విశ్వస నీయ సమాచారం మేరకు.. ఉరవకొండ మండలం నుంచి టీడీపీకి చెందిన ఇద్దరు చోటా నాయకులు డీఈఓ కార్యాలయానికి వచ్చారు. సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజుపై తీవ్రస్థాయిలో చిందులేశారు. మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం రాష్ట్ర కార్యాలయం నుంచే జాబితా తయారు చేసి పంపారని, ఆ మేరకే తాము చర్యలు తీసుకున్నామని ఏపీసీ చెబుతున్నా వినిపిం చుకోలేదు. ఈ విషయాన్ని ఆరోజు అన్న లెటర్ ఇచ్చిన సమయంలో ఎందుకు చెప్పలేదని మండిప డ్డారు. ఆ రోజేమో చూస్తాం.. కచ్చితంగా చేస్తామని చెప్పి ఈరోజు రాష్ట్ర కార్యాలయం నుంచి జాబితా వచ్చిందంటారా? అని చిందులేశారు. తామేమీ చేయలేమని ఏపీసీతో పాటు డీఈఓ కూడా తెల్చి చెప్పగా... టైప్–3,4 (వంట మనుషులు, వాచ్ మన్లు) పోస్టులైనా తాము చెప్పిన వారికి ఇస్తారా ఇవ్వరా? అని గట్టిగా అడిగారు. ఇప్పటికే ఎవరెవ రికి ఇవ్వాలో అన్న లెటర్‌పై పేర్లు ఇచ్చాం. వారికి కాకుండా ఏ ఒక్కరికి వేరేవాళ్లకు ఇచ్చినా అక్కడ ఎలా పనిచేస్తారో చూస్తామంటూ హెచ్చరించి పోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతిని ధుల ఉదాసీన వైఖరికారణంగా చోటా నాయకులు ఎక్కడికెక్కడ రెచ్చిపోతూ అధికారులపై తిరగబడు తున్నారంటూ ఉద్యోగులు వాపోతున్నారు.

ఆ ఇద్దరు ఉద్యోగులకు పిలుపు

'సాక్షి'లో వచ్చిన కథనంతో అధికారులు అప్రమత్త మయ్యారు. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో ఉరవకొండ మోడల్ స్కూల్‌లో వార్డెన్, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఎంపికైన వారిని వెంటనే విధుల్లో చేర్చుకోవాలని జిల్లా అధికారులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. దీంతో ఆ ఇద్దరు ఉద్యోగులకు విధుల్లో చేరాలని చెప్పినట్లు తెలిసింది.

జాబ్‌మేళాలో 80 మందికి ఉద్యోగాలు


ఉద్యోగాలకు ఎంపికైన వారితో కంపెనీ ప్రతినిధులు

ఉరవకొండ: మండల పరిధిలోని చిన్నముష్టూరు వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యో గుల నుంచి విశేష స్పందన లభించింది. టాటా క్యాపిటల్, నవభారత్ ఫర్టిలైజర్, యంగ్ఇండి యాతో పాటు వివిధ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశ్రాఫ్ అలీ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన 80 మందికి నియామక పత్రాలు అందజేశారు.

32 మందికి ఉద్యోగాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జాబ్‌మేళాలో 32 మంది వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికై నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలి పారు. జాబ్‌మేళాలో హెచ్‌డీఎఫ్‌సీ, ఐఐఎఫ్ ఎల్, వినూత్న ఫర్టిలైజర్, భూమి కూటమి కం పెనీ ప్రతినిధులు హాజరైనట్లు చెప్పారు. 60 మం ది అభ్యర్థులు పాల్గొనగా 32 మంది ఉద్యోగాలకు ఎంపికై నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, సీడాప్ జేడీఎం మెకానికల్ హెచ్ఓడి సోమ్లానా యక్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్మెంట్ ఆఫీసర్ మహేష్, కోఆర్డినేటర్ రాము పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

బొమ్మనహాళ్/కణేకల్లు/గుమ్మఘట్ట: గ్రామ పంచా యతీల అభివృద్ధి ప్రణాళికపై బుధవారం బొమ్మనహాళ్, కణేకల్లు, గుమ్మఘట్ట మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, ఎంపీటీసీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు.

కంప్యూటర్ పరికరాల వితరణ

బొమ్మనహాళ్: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 1995–96 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.40 వేలు విలు వైన కంప్యూటర్ పరికరాలను బుధవారం పాఠశాలకు అందజేశారు. పాఠశాల అభ్యున్నతికి పూర్వ విద్యా ర్థులు తమవంతు తోడ్పాటు అందించడం అభినందనీ యమని ఎంఈఓ మల్లారెడ్డి పేర్కొన్నారు.

కుటుంబ స్థితిగతులపై ఆరా


వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్


విడపనకల్లు: మండల పరిధిలోని హావళిగి గ్రామంలో ఈ ఏడాది జూలై 14వ తేదీన కోనప్పగారి మారెప్ప, భార్య లక్ష్మి దంపతులిద్దరూ మట్టి మిద్దె కూలిన ఘట నలో మృతి చెందిన విషయం తెలిసిందే. తల్లిదండ్రులి ద్దరూ ఒకేసారి మృతి చెందడంతో పిల్లు అనాథలుగా మారిపోయారు. దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక మూగ కుమార్తె ఉన్నారు. కుటుంబాన్ని ఆదుకో వాలని ఎస్సీ కాలనీకి చెందిన ఎగ్గడి నాగేంద్ర తదిత రులు ఇటీవల కలెక్టర్‌ను కలసి విన్నవించారు. కుటుం బ పరిస్థితులపై నివేదిక పంపాలని తహసీల్దార్ సునీతా బాయిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధ వారం హావళిగి గ్రామంలో తహసీల్దార్ సునీతాబాయి పర్యటించారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలు సుకున్నారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపి వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆదుకునేలా చూస్తా మని కాలనీ ప్రజలకు తహశీల్దార్ హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట


ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న అర్చకులు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయ ఆవరణలో బుధవారం కేరళ తాంత్రిక నిపు ణుడు శ్రీరంగం సరున్మోహన్ తంత్రి ఆధ్వర్యంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. తొలుత గణపతి హోమం చేశారు. ఉదయం 9 గంటల నుంచి 10:45 గంటల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ ప్రాంగణంలో హోమాల నిర్వహణకు ఏర్పాటు చేసిన ఉత్సవ గణుశుడి ప్రతిమను మంగళవాయిద్యాల మధ్య గ్రామోత్సవం నిర్వహించిన భక్తులు స్థానిక మంగోటి చెరువులో నిమజ్జనం చేశారు.

'పశుగణన'ను క్షేత్రస్థాయిలో పరిశీలించండి


మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్

ఉరవకొండ: పశుగణన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని పశుసంవర్ధక శాఖ ఏడీలు, పశువైద్యాధికారులకు ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ సూచించారు. ఉరవకొండ పశుసం వర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో బుధవారం డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఐదుగురు అసిస్టెంట్ డైరెక్టర్లు, 15 మంది పశువై ద్యాధికారులు పాల్గొన్నారు. డీడీ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ... పశుగణన కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలన్నారు. గొర్రెలు, డీవార్మిం గ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయా లన్నారు. ఉపాధి హామీ పథకం కింద గోకులాల నిర్మాణానికి అందిన దరఖాస్తులను పరిశీలించి తక్ష ణమే మంజూరు చేయాలన్నారు.

డీలర్‌కు 'అధికారిక' వేధింపులు

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడు ఎఫ్‌పీ షాపు 24 డీలర్ లక్ష్మీదేవిపై అధికారిక వేధింపులు తారాస్థాయికి చేరుకున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పలువురు డీలర్లను అక్రమంగా తొలగించి, టీడీపీకి చెందిన వారికి కట్ట బెట్టారు. ఈ క్రమంలో రంగచేడులో 470 మంది లబ్ధిదారులున్న ఎఫ్‌పీ షాపు 24 డీలర్ లక్ష్మీదేవికి ఒత్తిళ్లు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఈ నెల కోటాకు సంబం ధించి నిత్యావసరుకులను డీలర్‌కు కాకుం డా స్థానిక టీడీపీ నేత (బినామీ) ఇంట అధి కారులు డంప్ చేశారు. అయితే ఈ పాస్ మిషన్ లేకపోవడంతో నిత్యావసర సరు కుల పంపిణీలో జాప్యం చోటు చేసుకుం టూ వస్తోంది. దీంతో ఈ–పాస్ మిషన్ ఇవ్వాలంటూ మంగళవారం సీఎస్‌డీటీ సుదర్శనాచారి, వీఆర్వో భీమప్ప ఆ గ్రామానికి వెళ్లి డీలర్ లక్ష్మీదేవి భర్త లక్ష్మన్నపై తీవ్ర ఒత్తిడి చేశారు. డీలర్‌షిప్‌ను ఎం దుకు తొలగించారో తెలుపుతూ నోటీసు ఇస్తే ఈ–పాస్ మిషన్ ఇస్తానని తెలిపారు. దీంతో అధికారులు తీవ్ర ఆగ్రహానికి లోన య్యారు. ఈ–పాస్ మిషన్ ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తామని బెదిరించారు. అక్కడితో ఆగకుండా ఎస్ఐ ఈశ్వరయ్య దృ ష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో ఆయన లక్ష్మన్నకు ఫోన్ చూసి నోటికొచ్చినట్లు దుర్భాషలాడారు. ఈ–పాస్ మిషన్ ఇవ్వక పోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటా యని, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కింద కేసు బుక్ చేసి బొక్కలోకి తోస్తానని బెదిరింపులకు దిగడంతో బాధితులు ఆందోళనకు గుర య్యారు. ఈ విషయంపై సీఎస్‌డీటీ సుద ర్శనాచారిని వివరణ కోరగా నోటీసు వచ్చిన వెంటనే అందిస్తామని, నిరుపేద లకు నిత్యావసర సరుకులు అందించేం దుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

సంక్షిప్త సమాచారం

రేపటి నుంచి గజగౌరీ ఉత్సవాలు

బొమ్మనహాళ్: భక్తుల పాలిట కొంగు బంగారం.. గజగౌరీదేవి ఉత్సవాలను ఏటా కార్తీక మాసంలో పౌర్ణమిరోజు నుంచి మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. కర్ణాటక సరిహద్దు మండలాలైన బొమ్మనహాళ్, కణేకల్లు, డి.హీరేహాళ్, విడపనకల్లు మండలాల్లో ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తాయి. ఒక్కొక్క ప్రాంతంలో అమ్మవారిని గజగౌరీదేవి అని, కడ్లే గౌరమ్మ అనే పేర్లతో పిలుస్తారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఉత్సవాలను జరగుతున్న నేపథ్యంలో ఉద్దేహాళ్, ఉం తకల్లు, లింగదహాళ్, గోవిందవాడ, శ్రీధరఘట్ట, బొల్లనగుడ్డం, బొ మ్మనహాళ్, గోనేహాళ్, దర్గాహొన్నూరు, సింగనహళ్లి, కృష్ణాపురం తదితర గ్రామాల్లోని ఆలయాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు.

దర్గా ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోండి

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొ న్నూరులోని దర్గా ఉత్సవాలు ఈనెల 18 నుంచి 21 వరకూ జరుగుతున్న నేప థ్యంలో భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరు పుకోవాలని ఎస్ఐ నబీరసూల్ తెలి పారు. బుధవారం గ్రామంలోని దర్గాను సందర్శించారు. దర్గా పరిసరాల ప్రాం తాలను పరిశీలించి వాహనాల పార్కిం గ్‌కు స్థలాన్ని పరిశీలించారు. దర్గా కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.

మహాసభ జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం: అనంతపురంలో శుక్ర వారం జరిగే సత్కార మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం సత్కారా మహాసభ మహోత్సవం పోస్టర్లను నాయకులు విడుదల చేశారు.

ఒంటిమిద్దిలో 'పొలం పిలుస్తోంది'

కళ్యాణదుర్గం: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి ఎం కృష్ణ తేజ సూచించారు. ఒంటిమిద్ది గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా 2024–25లో ప్రభుత్వం రైతులకు అం దించే పథకాలను వివరించారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

కళ్యాణదుర్గం: విద్యార్థులు స్వామి వివే కానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని రాయదుర్గంకు చెందిన రామకృష్ణ మఠం నిర్వాహకుడు స్వామి అర్చనా నంద అన్నారు. స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగా హన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయ రామిరెడ్డి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిశంకర్, వైస్ ప్రిన్సి పాల్ ఎంవీ శేషయ్య, ఐక్యూ ఏసీ కో ఆర్డి నేటర్ సూర్యనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తన వేరుశనగ

కూడేరు: 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రబీ సీజన్‌కు సంబంధించి అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కుళ్లాయి స్వామి సూచిం చారు. బుధవారం కూడేరులోని వ్యవ సాయ గోదాములో సబ్సిడీ విత్తన వేరు శనగ పంపిణీ చేశారు. ఎంపీడీఓ మాట్లా డుతూ.. వ్యవసాయాధికారుల సూచ నల మేరకు వేరుశనగ సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఏఓ విజయ కుమార్ మాట్లాడుతూ.. విత్తన వేరుశనగ కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఏఓ విజయ కుమార్, ఏఈఓ శైలజ, వీహెచ్ఏ సాధియా, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

కూడేరు: పంటల సాగులో సేంద్రియ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించడానికి వీలుంటుందని మండల వ్యవసాయాధికారి విజయ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని కమ్మూరు, అరవ కూరు గ్రామాల్లో వ్యవసాయ, అనుబం ధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోం ది కార్యక్రమం నిర్వహించారు.

కార్యకర్తలకు అందుబాటులో తలారి రంగయ్య


శెట్టూరులో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కంబదూరులో విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

శెట్టూరు: నియోజవర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యక ర్తలకు మాజీ ఎంపీ తలారి రంగయ్య నిత్యం అం దుబాటులో ఉన్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, నాయకులు తిప్పేస్వామి, ఎమ్మెఎస్ రాయుడు తదితరులు బుధవారం మం డల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్ని కల ఫలితాల తర్వాత 24 గంటల్లో కార్యకర్తల ముందుకొచ్చి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు రంగయ్య అన్నారు. అలాంటి వ్యక్తిపై ఒక మీడియా చానల్ తప్పుడు కథనం ప్రసారం చేసిందని మండిపడ్డారు. సర్పం చ్‌లు గంగన్న, నాగరాజు, మాజీ సర్పంచ్ వీరభ ద్రప్ప, నాయకులు శ్యాంసుందర్, లింగమయ్య, మాజీ డీలర్ వన్నూరుస్వామి, గొల్ల గోపి, నాగరా జు, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజ కవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య నియోజ కవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండటం లేదని ఓ టీవీలో ప్రచారం చేయడాన్ని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ఖం డించారు. బుధవారం మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ మీసేవ కుమార్ గృహంలో వారు విలేక రులతో మాట్లాడారు. పార్టీ శ్రేణులు కష్టాల్లో ఉన్న సమయంలో మాజీ ఎంపీ అన్నివిధాలుగా అం డగా నిలబడ్డారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు గోవింద్, నీలి శంకరప్ప, కదిరిదే వరపల్లి హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, భీమేష్, లోకనాథ్‌రెడ్డి, మీసేవ కుమార్, డాక్టర్ బొమ్మయ్య, ఫయాజ్, దాదు, వెం కటేశులు, హనుమంతరాయుడు, ఆలీ, అచ్చంపల్లి నాగరాజు, ఓబుళపతి, ఈడిగ మారుతి పాల్గొ న్నారు.

కుందుర్పి: వైఎస్సార్ కాంగ్రెస్ సమన్వయ కర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్యపై వచ్చిన వార్తలు అవాస్తవమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొ న్నాచారు. బుధవారం మండల కన్వీనర్ సత్య నారాయణశాస్త్రి స్వగృహంలో వారు మీడియాతో మాట్లాడారు. రంగయ్య ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని టీవీ కథనంలో వాస్తవం లేదన్నారు. రం గయ్య కళ్యాణదుర్గంలో ఓడినా మరుసటి రోజే ప్రజలకు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, మం డల కన్వినర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పం చ్ సుదర్శన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సర్పంచులు రామూర్తి, విజయ్, అతావుల్లా, గం గాధర నాయకులు మందలపల్లి భీమప్ప, మల్లి, రాజు, వార్డు సభ్యులు మంజునాథ్, ఎంపీటీసీ హనుమంతరాయుడు తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

- పెళ్లైన నాలుగు నెలలకే ఘటన


బాబా ఫక్రుద్దీన్ (ఫైల్)

ఉరవకొండ: పెళ్లైన నాలుగు నెలలకే గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందాడు. బాధిత కుటుం బసభ్యులు తెలిపిన మేరకు... విడపనకల్లు మం డలం పాల్తూరుకు చెందిన రైతు శర్మాస్‌వలి ఒక్కగా నొక్క కుమారుడు బాబా ఫక్రుద్దీన్(24)కు ఈ ఏడాది ఆగస్టులో కర్నూలు జిల్లా మద్దికెరకు చెందిన యువతితో వివాహమైంది. ఉరవకొండలోని టీవీ ఎస్ షోరూంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్న ఫక్రు ద్దీన్ మంగళవారం రాత్రి కుటుంబసభ్యులతో సర దాగా గడిపి నిద్రకు ఉపక్ర మించాడు. బుధవారం ఉదయం ఉన్నఫళంగా ఛాతిలో మంట, నొప్పి అంటూ బాధపడుతుం డడంతో కుటుంబసభ్యులు ఆటోలో ఉరవకొం డలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.